(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)
ప్రజావేదిక
PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 5 సంచిక : 72 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 11-09 - 2026 పేజీలు : 6 Digital Edition



# 'వందేమాతరం'పై కాంగ్రెస్ అభ్యంతరాలకు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా చెక్!

సెప్టెంబర్ 10: జమ్మూ కశ్మీర్ అధికారిక కార్యక్రమాలలో 'వందేమాతరం' ఆలాపనపై కాంగ్రెస్ వ్యక్తంచేసిన అభ్యంతరాలను ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఖండించారు. 'వందేమాతరం'ను అధికారిక కార్యక్రమాల్లో ఆలపించడం రాజ్యాంగపరమైన బాధ్యతని, దీనిపై రాజకీయం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు.

# ఢిల్లీలో ఒకేరోజు.. బ్రిక్స్ సదస్సుకు వీవీఐపీల కాన్వాయ్‌లు, టీ20 కోసం 35,000 మంది ఫ్యాన్స్

ఢిల్లీలో ఒకేరోజు బ్రిక్స్ సదస్సు, భారత్–ఆఫ్ఘన్ ౹20 మ్యాచ్
భద్రతా కారణాలతో మ్యాచ్‌ను వాయిదా వేయాలని కోరిన పోలీసులు
సుమారు 35,000 మంది అభిమానులు వస్తారని అంచనా
చర్చల తర్వాత మ్యాచ్ యథాతథంగా జరుగుతుందని డీడీసీఏ స్పష్టత
ట్రాఫిక్, భద్రతా నిర్వహణ ఢిల్లీ పోలీసులకు పెను సవాల్







రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడివిద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎంతెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.




ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని, అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో ఈ మేరకు పిలుపునిచ్చారు.



# 2ఏ భూములపై చర్చకు డిమాండ్.. మండలిలో రసాభాస.. బీఆర్ఎస్ వాకౌట్

చైర్మన్ పోడియం వైపు దూసుకెళ్లిన బీఆర్ఎస్ సభ్యులు
22ఏ భూములపై చర్చకు అనుమతించపోవడంతో వాకౌట్ చేసిన సభ్యులు
మార్షల్స్ వ్యవహరించిన తీరుపై మధుసూదనాచారి మండిపాటు

తెలంగాణ శాసనమండలిలో 22ఏ నిషేధిత భూముల వివాదంపై ఈరోజు తీవ్ర గందరగోళం నెలకొంది.

# రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు: కేటీఆర్

**రేవంత్ రెడ్డి తన 18 గంటల సమయాన్ని ఆయన సోదరుల కోసం కేటాయిస్తున్నారన్న కేటీఆర్**
**లక్ష మూలధనం ఉన్న కంపెనీకి రూ. 200 కోట్ల భూమిని కట్టబెట్టారని ఆరోపణ**
**ఈ భూ కుంభకోణంపై ఈడీ, సీబీఐలతో కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.





# తుమ్మల నాగేశ్వరరావు పనితీరు, వ్యక్తిత్వంపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

ఇతర పార్టీల వారికి కూడా మంచి చేసే నాయకుడు
తుమ్మల అన్న పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి
తుమ్మల అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారని ప్రశంస
ఏ సమస్యపై ఫోన్ చేసినా వెంటనే స్పందిస్తారని కితాబు

కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు పనితీరుపై బీజేపీ శాసనసభ్యులు పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేసే నాయకుడిని, వారి నిబద్ధతను గుర్తించి మెచ్చుకోవడంలో తప్పులేదని వారు స్పష్టం చేశారు.

## ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది: భట్టి విక్రమార్క

**రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని**
**బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి**
**ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను**
**పరిశీలిస్తున్నామని వెల్లడి**విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎం

తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం సమగ్రంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు.ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అధిక వ్యయం కావడం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు/సుంకాల వల్ల ఒక్క మెగావాట్ ప్రాజెక్టుపై దాదాపు రూ. 1.30 కోట్ల మేర అదనపు భారం పడుతోందని, ఈ నిబంధనలను కేంద్రం సడలిస్తే రాష్ట్రానికి సోలార్ విభాగంలో పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయం పెరగడంతో విద్యుత్ డిమాండ్ ఏకంగా 19,000 మెగావాట్లకు చేరిందని తెలిపారు. పేదలు, రైతుల విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం ఏటా రూ. 19,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉచిత సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేస్తున్నట్లు భట్టి ప్రకటించారు. అమ్రాబాద్ పరిధిలోని 80 గ్రామాలను పూర్తిస్థాయిలో సోలరైజ్ చేసేందుకు పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని, అక్కడ స్వతంత్ర 'మైక్రో గ్రిడ్లు' నిర్మించేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. సాధారణ రైతులు, ప్రజలు తమ ఇళ్లు, పొలాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

## తుమ్మల నాగేశ్వరరావు పనితీరు, వ్యక్తిత్వంపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

**ఇతర పార్టీల వారికి కూడా మంచి చేసే నాయకుడు తుమ్మల అన్న పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి**
**తుమ్మల అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారని ప్రశంస**
**ఏ సమస్యపై ఫోన్ చేసినా వెంటనే స్పందిస్తారని కితాబు**

కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు పనితీరుపై బీజేపీ శాసనసభ్యులు పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేసే నాయకుడిని, వారి నిబద్ధతను గుర్తించి మెచ్చుకోవడంలో తప్పులేదని వారు స్పష్టం చేశారు. "మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా మేము కూడా ఇంతటి ఓపిక, జవాబుదారీతనం ఉన్న మంత్రిని గతంలో చూడలేదు" అని వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఏ సమస్యపై ఫోన్ చేసినా మంత్రి తుమ్మల వెంటనే స్పందిస్తారని... ఆదివారాలు లేదా సెలవు రోజుల్లో కూడా ప్రజా సమస్యలపై అందుబాటులో ఉంటారని తెలిపారు. సమీక్షలు లేదా పనుల్లో ఉండి ఫోన్ తీయలేకపోయినా, వీలైనంత త్వరగా తిరిగి ఆయనే కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు.ప్రజలు లేదా నియోజకవర్గాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళితే ఎంతో ఓపికతో విని, ఆ సమస్య పూర్తయ్యే వరకు అధికారులతో స్వయంగా మాట్లాడతారని పేర్కొన్నారు. పని ఏ దశలో ఉందో, ఎప్పుడు పరిష్కారమవుతుందో కూడా మళ్లీ తిరిగి ఫోన్ చేసి అప్‌డేట్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. శాసనసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు, తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పాలనా సమర్థతను, ఓపికను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యేలు సూచించారు.

## రూ. 200 కోట్ల భూమిని రేవంత్ రెడ్డి ఆయన సోదరుడికి కట్టబెట్టాడు: కేటీఆర్

**రేవంత్ రెడ్డి తన 18 గంటల**
**సమయాన్ని ఆయన సోదరుల కోసం కేటాయిస్తున్నారన్న కేటీఆర్**
**లక్ష మూలధనం ఉన్న కంపెనీకి రూ. 200 కోట్ల భూమిని కట్టబెట్టారని ఆరోపణ**
**ఈ భూ కుంభకోణంపై ఈడీ, సీబీఐలతో కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆ వివాదాస్పద భూ కేటాయింపు స్థలాన్ని ఈరోజు ఆయన సందర్శించిన పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు.కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎవరైనా కేవలం లక్ష రూపాయలతో స్టార్టప్ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వందల కోట్ల విలువైన భూములు ఇస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు.నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలకు మొండిచేయి చూపించిన కాంగ్రెస్, సీఎం సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి, వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోందని దుయ్యబట్టారు. ఈ భారీ భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే తక్షణమే ప్రవర్తన, పత్రాలపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి.. ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

అసెంబ్లీ కార్యకలాపాలను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపణ

అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ అహంకారం వీడలేదని వ్యాఖ్య

ప్రతిపక్షాల కుట్రలను సమర్థంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యేలకు పిలుపు

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన



ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని, అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆయన అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో ఈ మేరకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభా కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ నేతల్లో అహంకారం తగ్గలేదని ఆయన వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ సభ్యులు పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించడమే కాకుండా, మహిళా అధికారుల ముందే టీ-షర్టులు తీసి అసభ్యంగా ప్రవర్తించారని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్పీకర్‌పై అత్యంత అభ్యంతరకర భాషను ఉపయోగిస్తూ, సభా కార్యక్రమాలకు విఘాతం కలిగించారని ఆయన మండిపడ్డారు.

ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రతిపక్షాల కుతంత్రాలను బలంగా తిప్పికొట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలందరూ తప్పనిసరిగా అసెంబ్లీకి హాజరై, చర్చల్లో చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సూచించారు.

## 2ఏ భూములపై చర్చకు డిమాండ్.. మండలిలో రసాభాస.. బీఆర్ఎస్ వాకౌట్

తెలంగాణ శాసనమండలిలో 22ఏ నిషేధిత భూముల వివాదంపై ఈరోజు తీవ్ర గందరగోళం నెలకొంది. సభ ప్రారంభమైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ల్యాండ్ రికార్డులు, 22ఏ భూములకు సంబంధించిన సమస్యలపై తక్షణమే పూర్తిస్థాయి చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే మండలి చైర్మన్ ఈ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తూ, ముందస్తు ఎజెండా ప్రకారం ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. చైర్మన్ నిర్ణయాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు పోడియం వైపు దూసుకెళ్లి నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.

ఈ క్రమంలో సభను సజావుగా సాగనివ్వాలని, ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభ్యులు తమ స్థానాల్లో కూర్చుని సహకరించాలని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేసినప్పటికీ బీఆర్ఎస్ నేతలు శాంతించలేదు. ప్రభుత్వం చర్చకు భయపడుతోందని ఆరోపిస్తూ సభ జరుగుతున్న తీరుకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులందరూ మండలి నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు.

వాకౌట్ అనంతరం మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మీడియాతో మాట్లాడుతూ... శాసనమండలి ప్రాంగణంలో ప్రతిపక్ష సభ్యుల పట్ల మార్షల్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధుల హక్కులను భంగపరిచేలా మార్షల్స్ వ్యవహరించడం శోచనీయమని ఆయన మండిపడ్డారు.

## 'వందేమాతరం'పై కాంగ్రెస్ అభ్యంతరాలకు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా చెక్!

సెప్టెంబర్ 10: జమ్మూ కశ్మీర్ అధికారిక కార్యక్రమాలలో 'వందేమాతరం' ఆలాపనపై కాంగ్రెస్ వ్యక్తంచేసిన అభ్యంతరాలను ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (చీజ) నేత ఒమర్ అబ్దుల్లా ఖండించారు. 'వందేమాతరం'ను అధికారిక కార్యక్రమాల్లో ఆలపించడం రాజ్యాంగపరమైన బాధ్యతని, దీనిపై రాజకీయం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు.

పార్లమెంట్ ద్వారా చట్టబద్ధమైన నిబంధనలు అమల్లో ఉన్నందున, అధికారిక వేదికలపై జాతీయ గీతంతో పాటు వందేమాతరం ఆలపించడం నిబంధనలలో భాగమని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పార్లమెంట్‌లో ఈ చట్టాన్ని రద్దు చేసుకోవచ్చని, అప్పుడు తమకు ఎలాంటి అభ్యంతరం ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

తమ పార్టీ (చీజ) వందేమాతరం గేయాన్ని విధానపరంగా అంగీకరించనప్పటికీ, ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాజ్యాంగబద్ధమైన ప్రోటోకాల్‌ను పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు.

కాంగ్రెస్ అభ్యంతరం: 1937 నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం ప్రకారం వందేమాతరంలోని మొదటి రెండు చరణాలు మాత్రమే ఆలపించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఐఐఎఫ్‌జెకే (×ఖీఖీజీఖ) కార్యక్రమంలో పూర్తి గీతాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది.

కూటమిలో విభేదాలు: ఇండియా (×చీణ×ూ) కూటమి భాగస్వాములైన కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య ఈ విషయంలో అభిప్రాయ భేదాలు బహిర్గతమయ్యాయి. 90 మంది సభ్యులున్న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో 6 మంది సభ్యులున్న కాంగ్రెస్ బయటి నుంచి ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వానికి మద్దతు ఇస్తోంది.

## ఢిల్లీలో ఒకేరోజు.. బ్రిక్స్ సదస్సుకు వీవీఐపీల కాన్వాయ్‌లు, టీ20 కోసం 35,000 మంది ఫ్యాన్స్

ఢిల్లీలో ఒకేరోజు రెండు కీలక కార్యక్రమాలు జరగనుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అంతర్జాతీయ బ్రిక్స్ సదస్సు ముగింపు రోజైన సెప్టెంబర్ 13వ తేదీనే, అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత్-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్‌ను యథాతథంగా నిర్వహించనున్నట్లు ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) ప్రకటించింది. ఈ పరిణామంతో దేశ రాజధానిలో భద్రతను పర్యవేక్షించడం, ట్రాఫిక్ నియంత్రించడం ఢిల్లీ పోలీసులకు పెను సవాలుగా మారింది.

సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు విచ్చేసే విదేశీ ప్రతినిధులు, వీవీఐపీల భద్రతతో పాటు వారి కాన్వాయ్‌ల రాకపోకల కోసం ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నారు. ఇదే సమయంలో, సెప్టెంబర్ 13న జరిగే క్రికెట్ మ్యాచ్‌కు దాదాపు 25,000 నుండి 35,000 మంది ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఒకేసారి రెండు ప్రధాన కార్యక్రమాలు కావడంతో నగరంలోని డీడీయూ మార్గ్, బీఎస్‌జడ్ మార్గ్, మింటో రోడ్ వంటి కీలక ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు బలగాల్లో అత్యధిక శాతం బ్రిక్స్ సదస్సు బందోబస్తులోనే నిమగ్నమై ఉన్నందున, మ్యాచ్‌ను వాయిదా వేయాలని లేదా ఇతర తేదీలకు మార్చాలని డీడీసీఏని పోలీసులు కోరారు.అయితే, ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన చర్చల అనంతరం, మ్యాచ్ నిర్వహణకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ లభించిందని డీడీసీఏ వెల్లడించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం మ్యాచ్ నిర్వహణకే మొగ్గు చూపినట్లు స్పష్టం చేసింది.

ఈ సిరీస్‌లో భాగంగా భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఒకేవైపు వీవీఐపీల భద్రత, మరోవైపు వేలాది మంది అభిమానుల రద్దీ నియంత్రణను ఢిల్లీ యంత్రాంగం ఏ విధంగా సమన్వయం చేస్తుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి.. మేమిద్దరం తిట్టుకోవాలని చూస్తున్నారు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నియోజకవర్గ నిధుల కోసమే సీఎంను**
**కలిశానన్న రాజగోపాల్ రెడ్డి**
**రేవంత్ రెడ్డితో అభిప్రాయ భేదాలు సహజమేనని వెల్లడి**
**మంత్రి పదవులపై అధిష్ఠానమే**
**నిర్ణయం తీసుకుంటుందని స్పష్టీకరణ**
**కొండా సురేఖ విషయంలో**
**సీఎం నిర్ణయంలో తప్పులేదని వ్యాఖ్య**
**తాను, సీఎం గొడవపడాలని కొందరు చూస్తున్నారని ఆరోపణ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన భేటీపై సాగుతున్న ప్రచారానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెరదించారు. ముఖ్యమంత్రి, తాను ఎప్పుడూ కలహించుకోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి, నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని కలవడంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనుల నిమిత్తం వారిని కలవడం అనివార్యమని, దీనికి రాజకీయ అర్థాలు ఆపాదించవద్దని కోరారు.

ముఖ్యమంత్రితో తనకు అభిప్రాయ భేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి సహజమైనవని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పదవి కోసం తాను ముఖ్యమంత్రికి లొంగిపోయినట్లు కొందరు, ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని మరికొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. "ముఖ్యమంత్రిని కలిస్తే లొంగిపోయినట్లు, కలవకపోతే దూరం పెరిగినట్లు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నేను, సీఎం ఘర్షణ పడాలని కొందరు ఆశిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

మంత్రి పదవుల విస్తరణ అంశం పూర్తిగా పార్టీ అధిష్ఠానం పరిధిలోనిదని, గతంలో తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ లభించినట్లు రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. అధిష్ఠానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

కొండా సురేఖ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరులో ఎలాంటి తప్పు లేదని, ఆయన అధిష్ఠానానికి సరైన సమాచారాన్నే అందించారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భిన్నమైన అభిప్రాయాలు ఉండటం సహజమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం స్వల్ప మొత్తమేమీ కాదని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి-సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు



**చింతకాని సెప్టెంబర్ 10 (ప్రజావేదిక న్యూస్):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని కామ్రేడ్ గంగవరపు విజయకుమార్ భవన్‌లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు పూలమాల వేసి అంజలి ఘటించారు.అనంతరం దూసరి గోపాలరావు మాట్లాడుతూ.. భూస్వామ్య, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. మహిళగా ఎన్నో అవమానాలు, అణచివేతలను ఎదుర్కొంటూనే దొరల పెత్తనాన్ని ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన ధీరవనిత ఆమె అని పేర్కొన్నారు.నేటికీ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భూమి, ఉపాధి, విద్య, వైద్యం మరియు సామాజిక న్యాయ సాధన కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లి దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బస్వాపురం గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు, పార్టీ నాయకులు సిద్దిసాహెబ్, సాయి, శంకరరావు, ప్రసాద్, వెంకటి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ లో ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ.



**-జోనల్ స్థాయికి ఎంపిక.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.**

?బయ్యారం మండల స్థాయిలో ఈ నెల 7, 8 తేదీలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ఇర్సులాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మహబూబాబాద్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వాలీబాల్ జూనియర్,సీనియర్ విభాగాల్లో పాఠశాల జట్లు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.ఖో-ఖో జూనియర్ విభాగం నుండి నలుగురు, సీనియర్ విభాగం నుండి ముగ్గురు విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికయ్యారు.కబడ్డీ సీనియర్ విభాగం నుండి ముగ్గురు విద్యార్థులు జోనల్‌కు ఎంపికయ్యారు.

?పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన విజేతలను, వారికి శిక్షణనిచ్చిన పిడి వాలు ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు,ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.జోనల్ స్థాయిలో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు మరిన్ని పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వరి బోనస్ నమోదుకు సెప్టెంబర్ 17 వరకు అవకాశం

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.**



ప్రభుత్వం ప్రకటించిన 7 రకాల సన్న వరి ధాన్యానికి రూ.500 బోనస్ పొందేందుకు ఆన్‌లైన్ నమోదు గడువును సెప్టెంబర్ 17వ తేదీ వరకు పొడిగించినట్లు బయ్యారం వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.సన్న వరి సాగు చేసిన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రైతులు తమ ఆధార్ కార్డు,పట్టాదార్ పాస్ పుస్తకం,పంట సాగు వివరాలు, విత్తనాల రషీదుతో దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలి.ఫర్టిలైజర్ షాపులో విత్తనాలు కొనుగోలు చేస్తే ఆ షాప్ లోనే ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని,కాబట్టి అర్హులైన రైతులందరూ సెప్టెంబర్ 17 లోపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఏఓ స్పష్టం చేశారు.

# తిరుమలాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత షూస్, సాక్స్ పంపిణీ





**చింతకానిసెప్టెంబర్ 10 (ప్రజావేదిక న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎడ్యుకేషనల్ కిట్స్ స్కీమ్'లో భాగంగా తిరుమలాపురం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బుధవారం ఉచితంగా షూస్, సాక్స్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు విద్యార్థులకు స్వయంగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల పిల్లలకు ఏమాత్రం తీసిపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. విద్యార్థుల పాదాల కొలతలకు అనుగుణంగా సరైన పరిమాణంలో నాణ్యమైన షూస్, సాక్స్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ వసతులను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ పంపిణీ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల నాగమణి నరసింహారావు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయుడు ప్రీతం, పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# 22-ఏ జీవోతో రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చవద్దు-ఖమ్మం కలెక్టరేట్ ఎదుట బీజేపీ మహాధర్నా





**చింతకాని సెప్టెంబర్ 10 (ప్రజావేదిక న్యూస్):**

22-ఏ జీవో పేరుతో ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులు, భూ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రైతులు, భూ యజమానుల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వం, 22-ఏ నిషేధిత భూముల పేరుతో ప్రైవేట్ భూములను వివాదాస్పద జాబితాలో చేర్చడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డారు. దీనివల్ల భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి సామాన్య రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా భూములను 22-ఏ జాబితాలో చేర్చే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల భూ హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, ఇప్పటికే నిషేధిత జాబితాలో చేర్చిన భూములపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. రైతుల భూముల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే భవిష్యత్తులో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బయ్యారం పెద్ద చెరువును టూరిజం శాఖ అధికారుల బృందం పరిశీలన.

**-ఎకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేస్తే పర్యాటక శోభ,స్థానికులకు ఉపాధి.**
**-హామీ నెరవేరేనా..**
**-కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు మంజూరయ్యేనా.?**

-బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.



కాకతీయుల కాలం నాటి చారిత్రక నేపథ్యం కలిగిన మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెద్ద చెరువుకు ఎకో టూరిజం పార్కుగా మహర్దశ పడుతుందా..అనే ఆశలు స్థానికుల్లో చిగురిస్తున్నాయి.సుమారు 900 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు గురువారం వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.టూరిజం, రెవెన్యూ,ఫారెస్ట్,ఇరిగేషన్ శాఖల అధికారులు బయ్యారం పెద్ద చెరువును సందర్శించి,అందులోని నీటి నిల్వలను,చుట్టూ ఉన్న భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లోనే పేరుగాంచిన ఈ చెరువును టూరిజం పార్కుగా తీర్చిదిద్దితే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభించడమే కాకుండా,ప్రభుత్వానికి మంచి ఆదాయం సమకూరుతుందని అభిప్రాయపడ్డారు.చెరువు కట్టపై గ్రీనరీ పెంపొందించడం, నీటి మధ్యలో ఉన్న గుట్టల వద్ద రిసార్ట్స్ నిర్మాణం చేపట్టడం,అలాగే చెరువులో బోటింగ్ సౌకర్యం ప్రవేశపెడితే నిత్యం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవచ్చని అధికారులు ప్రాథమికంగా చర్చించారు.చుట్టుపక్కల గుట్టలు, ఆహ్లాదకర పరిసరాలు ఉన్నందున ఎకో టూరిజం ప్రాజెక్టుకు ఇది అత్యంత అనుకూలమైన ప్రాంతమని గుర్తించారు.దీనివల్ల స్థానిక నిరుద్యోగ యువతకు పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు.?గతంలో నెరవేరని హామీ..ఇప్పుడైనా సాకారమయ్యేనా..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఈ చెరువును ఎకో టూరిజం పార్కుగా మారుస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు.మరి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందో లేదో వేచి చూడాలి.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఆఫీసర్,టూరిజం జిల్లా ఇన్‌చార్జ్ నోడల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ రెడ్డి, ఇరిగేషన్ డిఈ నాగార్జున సాగర్,డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్,బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి కిరణ్, డిఆర్ఓలు రమాదేవి,రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సందీప్,ఉపేందర్,ఫారెస్టు బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గడ్డపై జనసేన శంఖారావం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లేళ్ళ మహేష్




కల్లూరు, సెప్టెంబర్ 10: ప్రజా వేదిక

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న ఖమ్మంలో నిర్వహించనున్న 'జనసేన తెలంగాణ శంఖారావం' సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు జిల్లేళ్ళ మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్‌ను కల్లూరు పట్టణంలో ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లేళ్ళ మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలిచే శక్తిగా భవిష్యత్‌లో మరింత బలోపేతం అవుతుందని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో జనసేన రాష్ట్ర నాయకులు గడల శ్రీనివాసరావు నాయకత్వంలో పార్టీ బలోపేతమవుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేన భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసేలా ఈనెల 13న ఖమ్మంలో జరగనున్న 'తెలంగాణ శంఖారావం' సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఖమ్మం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని జిల్లేళ్ళ మహేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాళ్లూరి నర్సింహారావు, బుర్రి లక్ష్మణ్ రావు, సాయి, ఫణి క్రిష్ణ, బొడ్డు గణేష్, ఇక్బాల్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆత్మగౌరవ ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ.




బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బయ్యారం గ్రామపంచాయతీలో ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కిషన్ నాయక్,ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు,భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు.మహిళల హక్కుల కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల రంజిత్,గ్రామస్థులు పాల్గొని ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం.

**-సామజిక కార్యకర్త బీరెడ్డి రమేష్.**

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.



?వినాయక చవితి పండుగ పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందామని సామజిక కార్యకర్త బీరెడ్డి రమేష్ అన్నారు.?ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,సింథటిక్ రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నదులు,చెరువులు తీవ్రంగా కలుషితమౌతాయాన్నారు. ఇది జలచరాల ప్రాణాలకు ముప్పుగా మారడమే కాకుండా మానవ ఆరోగ్యానికీ హాని కలిగిస్తోందని,సహజసిద్ధమైన మట్టితో చేసిన విగ్రహాలు నీటిలో త్వరగా కరిగిపోతాయని,పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవన్నారు.పర్యావరణానికి హాని కలిగించని రీతిలో పండుగను జరుపుకోవడం మన అందరి బాధ్యత. ఈ వినాయక చవితికి మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించి,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని బీరెడ్డి రమేష్ పిలుపునిచ్చారు.

## కోయగూడెం వాగు బ్రిడ్జి స్థలాన్ని పరిశీలించిన ఐటీడీఏ అధికారులు.

### -పనులు వేగవంతం చేయాలని అధికారులకు సర్పంచ్ విజ్ఞప్తి.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.

బయ్యారం మండలం కోయగూడెం పంచాయతీ పరిధిలోని వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు కోరారు.ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రత్యేక చొరవతో ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులు మంజూరైన విషయం విధితమే.ఈ నేపథ్యంలో ఐటీడిఏ అధికారులు ఎస్ఈ సన్నీ కుమారి,ఈఈ ప్రవీణ్, డిఈ దేవిశ్రీ గురువారం బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాగు పరిసర ప్రాంతాలను,నిర్మాణానికి అవసరమైన స్థల వివరాలను కాంట్రాక్టర్ రవి,స్థానిక సర్పంచ్ భూక్యా లింగ నాయక్‌తో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగ నాయక్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శాశ్వత బ్రిడ్జి లేకపోవడంతో వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామీణులు,రైతులు,విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.టెండర్ ప్రక్రియ పూర్తయినందున తదుపరి చర్యలు వేగవంతం చేసి,పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే కోయగూడెం,పరిసర గ్రామాల ప్రజల



రవాణా కష్టాలు తీరుతాయని,రైతులకు,ఉద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

?ఈ కార్యక్రమంలో ఐటీడిఏ ఏఈ శ్రీనివాస్,ఉపసర్పంచ్ గొంది రాంబాబు,వార్డు సభ్యులు మంగీలాల్,వీరు,భజ్య,రాంబాబు, గ్రామ పెద్దలు భాస్కర్,రాము,దేవదాస్, నాగేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలానికి దక్కిన అరుదైన గౌరవం

### హనుమకొండ-వరంగల్ జిల్లాల టిపిసిసి అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్.

కల్లూరు సెప్టెంబర్ 10 ప్రజా వేదిక

కల్లూరు మండలానికి దక్కిన అరుదైన గౌరవం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల అధికార ప్రతినిధులుగా విద్యార్థిగా నియామకల్లో జరిగిన ప్రక్రియలో భాగంగా వరంగల్ ఢహన్మకొండ జిల్లాల ఇన్చార్జిగా డాక్టర్ కోటూరి మానవతారాయ్ని టి పి సి సి నివాక పత్రాన్ని అందించారు. నేడు వరంగల్‌డ హన్మకొండ డిసిసి కార్యాలయాలకు రానున్న మానవతారాయ్

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధులను జిల్లాల ఇంచార్జ్ లుగా నియమించారు.ఈ మేరకు వరంగల్ మరియు



హన్మకొండ రెండు జిల్లాల ఇన్చార్జ్ గ టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ కోటూరి మానవతారాయ్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపి టిపిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు దళితుల పట్ల బిఆర్ఎస్,బిజెపి లు శుద్ధి పేరుతో అనుసరిస్తున్న అంటరాని వైఖరిని ఎండగడుతూ రేపు 11 వ తారీఖున మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్,హన్మకొండ జిల్లాల్లో ఉమ్మడి డిసిసిలతో కలిపి మొదటి ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలోవెల్లడించారు.మీడియా సమావేశాల ద్వారా ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్ట కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేరవేస్తామని తెలిపారు.హన్మకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి వరంగల్ డిసిసి అధ్యక్షులు అయూబ్ ల సమక్షంలో జిల్లాల్లోని ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు,మంత్రులు,ఇతర అగ్రనాయకుల సహకారంతో జిల్లాల్లో మిడియా ద్వారా ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు.రెండు జిల్లాల ఇన్చార్జిగా నియామకానికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఎంపి,టిపిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎంపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు.

## టిజెఎ తిరుమలాయపాలెం మండల నూతన కమిటీ ఎన్నిక: అధ్యక్షుడిగా కొత్త వెంకన్న కార్యదర్శిగా పాలేపొంగు వెంకన్న

?తిరుమలాయపాలెం సెప్టెంబర్ 10 ప్రజా వేదిక న్యూస్

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టీజేఏ) తిరుమలాయపాలెం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిజెఎ జిల్లా అధ్యక్షుడు జి. నాగస్వామి, జిల్లా ట్రెజరర్ బి. సతీష్ ల సమక్షంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి.

?మండలంలో విలేకరుల సంక్షేమం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు ప్రకటించారు.

-నూతన కార్యవర్గ సభ్యులు:
-గౌరవ అధ్యక్షుడు: గొర్రెపాటి శ్రీశైలం
-మండల అధ్యక్షుడు: కొత్త వెంకన్న



-మండల కార్యదర్శి: పాలేపొంగు వెంకన్న?మండల ట్రెజరర్: కొండు రమేష్

?ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జి. నాగస్వామి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు టిజెఎ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జర్నలిస్టుల ఐక్యతకు, మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు.?నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు కొత్త వెంకన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా నాయకత్వానికి, మండల విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని జర్నలిస్టులందరినీ కలుపుకొని పోతూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలువురు జర్నలిస్టులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక భక్తులకు రేపు సాయంత్రం 4:00 గంటలకు గణపతి మట్టి విగ్రహాల పంపిణీ..



నేలకొండపల్లి సెప్టెంబర్ 10 ప్రజా వేదిక న్యూస్

నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయిబాబా మందిరంలో వినాయక చవితి పురస్కరించుకుని వివిధ గ్రామాల్లోని వినాయక భక్తులకు ఉచితముగా పంపిణీ చేసియుటకు వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమంలో నేలకొండపల్లి పుట్టపర్తి సాయిబాబా మందిరంలో భక్త రామదాస్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చుతిరిపయ్య, కార్యదర్శి గెల్లా



వెంకటరమణా గుప్తా, కోశాధికారి దండ రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు.

గంజికుంట్ల వెంకన్న, కోదూరు వెంకటాచారి తెల్లగోర్ల లింగస్వామి, సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ గెల్లా జగన్మోహన్ రావు, వేల్లంపల్లి శ్రీనివాస్రావు, ఏటుకూరి వెంకట రామరావు, పాలడుగు పూర్ణ చంద్ర ప్రసాద్,పోనగాని శ్రీనివాస్, ఈసీ సభ్యులు. దేవరశెట్టి లక్ష్మణ్ రావు, కొత్త రమేష్, కొత్త వేణు, చావ.గణపతిరావు కంచర్లదేవి ప్రసాద్, రేలా నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## అణగారిన వర్గాల స్ఫూర్తిప్రదాత చాకలి ఐలమ్మ.





**-సర్పంచ్ ప్రవీణ్ నాయక్**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.**

బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామపంచాయతీలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆమె విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ ధైర్యసాహసాలు, త్యాగం నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని సర్పంచ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మాచర్ల సుక్కయ్య, కందకట్ల రాములు, కాంగ్రెస్ నాయకులు కారుబోతుల రామ్మూర్తి, చల్లా సురేష్, భూక్య శ్రీను, పసుపులేటి సతీష్, బుర్ర దుర్గారావు, పుల్లూరి బాలరాజు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొని అంజలి ఘటించారు.

## గంజాయి,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



**-డిఎస్పీ తిరుపతి రావు.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,సెప్టెంబర్ 10.**

?సైబర్ నేరాలు,మూఢనమ్మకాలు, ఆన్‌లైన్ గేమింగ్ దుష్ప్రభావాలు,రోడ్డు భద్రత,గుట్కా,బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశానుసారం కళాజాగృతి బృందం ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపేట పంచాయతీలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎస్పి తిరుపతి రావు మాట్లాడుతూ గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యం,భవిష్యత్తు, విద్య,ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు.మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు కుటుంబానికి, సమాజానికి భారంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని,ఇవి పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని డిఎస్పి పేర్కొన్నారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీటు బెల్టు ధరించాలని సీఐ రవీందర్ అన్నారు.ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే గుట్కా,ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తుపదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ ప్రశాంత్ బాబు స్పష్టం చేశారు.ప్రజలందరూ చట్టాలపై అవగాహన పెంచుకొని, బాధ్యతాయుతంగా ప్రవర్తించి సన్మార్గంలో పయనించాలని సర్పంచ్ ప్రవీణ్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు,ప్రజాప్రతినిధులు,పోలీసు సిబ్బంది,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి రికార్డు స్థాయిలో ఆదాయం.. ఇవాళ ఒక్కరోజే రూ.6.93 కోట్లు

**శ్రీవారి హుండీలో కాసుల గలగల**

**రూ. 6 కోట్లు దాటడం ఇది నాలుగోసారి మాత్రమేనని తెలిపిన అధికారులు**

**ఇప్పటివరకు అత్యధికంగా 2023లో రూ. 7.68 కోట్లుగా నమోదైన ఆదాయం**

**2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,738 కోట్లు దాటిన హుండీ ఆదాయం**

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు సమర్పించే కానుకల ప్రవాహం కొనసాగుతోంది. తాజాగా, శ్రీవారి హుండీ ఆదాయం మరోసారి రికార్డు స్థాయికి చేరింది. గురువారం ఒక్కరోజే రూ. 6.93 కోట్ల ఆదాయం లభించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ఇది ఇటీవలి కాలంలో నమోదైన అత్యధిక ఒక్కరోజు ఆదాయాలలో ఒకటి కావడం విశేషం.

గతంలో కేవలం మూడు సార్లు మాత్రమే హుండీ ఆదాయం రూ. 6 కోట్ల మార్కును దాటిందని, ఇప్పుడు ఇది నాలుగోసారి అని అధికారులు పేర్కొన్నారు. తిరుమల చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ఒక్కరోజు హుండీ ఆదాయం 2023 జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినాన వచ్చిన రూ. 7.68 కోట్లు. ఆ తర్వాత ఇదే అత్యధిక మొత్తం కావడం గమనార్హం. గతంలో 2022 అక్టోబర్‌లో రూ. 6.31 కోట్లు, 2018 జూలైలో రూ. 6.28 కోట్ల చొప్పున ఆదాయం సమకూరింది. ఇటీవల 2026 ఆగస్టు నెలలో కూడా ఒకేరోజు రూ. 6.1 కోట్ల ఆదాయం వచ్చింది.

వార్షికంగా చూస్తే, శ్రీవారి ఆదాయం గణనీయంగా పెరుగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో శ్రీవారి హుండీ ద్వారా సుమారు రూ. 1,738 కోట్ల ఆదాయం నమోదైంది. సాధారణ రోజుల్లో శ్రీవారి హుండీకి సగటున రూ. 3 నుంచి 5 కోట్ల వరకు ఆదాయం వస్తుంటుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్న హిందూ దేవాలయాల్లో ఒకటిగా పేరుగాంచిన తిరుమల క్షేత్రానికి భక్తులు నగదు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీ రూపంలో భారీగా కానుకలు సమర్పిస్తుంటారు. ఈ నిధులను టీటీడీ ఆలయ నిర్వహణ, అభివృద్ధి, అన్నప్రసాద వితరణ, ఇతర ధార్మిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంది.

## బీరోలు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గణేష్ ఉత్సవాల నిర్వహణపై అవగాహన సదస్సు

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 10 ( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ గారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి సదస్సులో గణేష్ ఉత్సవాల కమిటీ లో సభ్యులు ఎలాంటి నియమ నిబంధనలు పాటించవలనని తెలియజేయడం జరిగింది. అలాగే గణేష్ ఉత్సవాల కమిటీలో దేవుళ్ళనందు యువకులు ఎలాంటి మత్తు పానీయాలు తీసుకోకుండా జాగ్రత్త పడవలనని అలాగే విద్యుత్ విషయాల్లో కూడా అతి జాగ్రత్త వహించవలనని దేవుళ్ళ వద్ద ఉండి మరియు లడ్డు అనేది ఉండటం జరుగుతుంది అట్టి విషయంలో ఉత్సవ కమిటీ లోని సభ్యులు జాగ్రత్తపడాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు అలాగే రామ్మూర్తి బీరోలు గ్రామపంచాయతీ సర్పంచ్ గుమ్మడి దేవాబిక్షం దేవాదాయ చైర్మన్ కొత్తపల్లి సత్యనారాయణ రెడ్డి మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు వివిధపార్టీ నాయకులు గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు యువకులు పెద్దలు అధిక



సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# నేలకొండపల్లిలో ఘనంగా సాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 10 ప్రజా వేదిక న్యూస్**

తెలంగాణ సాయుధ పోరాటపు తొలి వీరనారి చాకలి ఐలమ్మ......

తెలంగాణ సాయుధ పోరాటపు తొలి వీరనారి ఐలమ్మ 1895లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించింది 1985 సెప్టెంబర్ 10న అనారోగ్యంతో పాలకుర్తిలో మరణించింది సుమారుగా 41 సంవత్సరాలు కావస్తుంది విసునూరి గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో పాలకుర్తి గ్రామం ఉన్నది పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల నరసయ్యతో వివాహం జరిగింది . తర్వాత కాలంలో ఆమె వృత్తే ఇంటిపేరుగా మారింది ఆనాటి నుండే చాకలి ఐలమ్మగా పిలిచేవాళ్ళు. నేటికీ చాలామందికి చిట్యాల ఐలమ్మ కంటే చాకలి ఐలమ్మ గానే ప్రజల హృదయాలలో నిలిచింది. ఐలమ్మ జీవించే నాటికి తెలంగాణలో దేశ్ముకులు భూస్వాములు జమీందారులు జాగిర్దారులు పటేల్ పట్వారి వ్యవస్థ తోపాటు వారి దౌర్జన్యాలు దోపిడీలు గ్రామాలలో కొనసాగుతుండేవి తెలంగాణలోని నల్లగొండ వరంగల్ జిల్లాలో పెద్ద పెద్ద భూస్వాములు ఉన్నారు సూర్యాపేట ప్రాంతంలో ఎర్రబాడు ప్రాంత భూస్వామి జన్నారెడ్డి ప్రతాపరెడ్డికి సుమారుగా లక్షన్నర ఎకరాల భూమి ఉండేది జనగామ ప్రాంతంలో భూస్వామి ఇసునూరి దేశ్ముఖి



రామచంద్రారెడ్డికి సుమారుగా 40,000 ఎకరాలు భూమి ఉండేది అనేక ప్రాంతాలలో ఊర్లకు ఊర్లు ఈ భూస్వాముల ఆధీనంలోనే చుట్టూ 30 గ్రామాలు ఉండేవి ఆ గ్రామాలలో ఒకటి పాలకుర్తి గ్రామం ఇక్కడే చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటపు తొలి వీరనారి గా మారింది పాలకుర్తి గ్రామం ఇసునూరి రామచంద్రారెడ్డి ఆధీనంలో ఉండేది గ్రామ ప్రజలు ఇసునూరు దేశ్ముఖ్ పాదాల కింద నలిగిపోతూ ఉండేవాళ్లు శిస్తుల పేరుతో ఎట్టిచాకిరితో దుర్మార్గంగా పాలించేవాడు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేలకొండపల్లి సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి బ్రాహ్మణ జాతీయ నాయకుడు శ్రీ ఇంగువ రామకృష్ణ శర్మ జిల్లా నాయకులు నున్న రవికుమార్ నేలకొండపల్లి ఉప సర్పంచ్ శ్రీ మద్దినేని మహేష్ బిజెపి మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు బాజా రామకృష్ణ సూరేపల్లి జ్ఞాన రత్నం ఉపాధ్యక్షులు పురాణం దివాకర్ కొండా హర్షవర్ధన్ తూపాకుల సంజన మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి కందరబోయిన వెంకటరమణ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఖందరబోయిన గోపి మండల కార్యదర్శి ధారావత్ వీరు నాయక్ అనసూర్య కోటి హనుమంతరావు ఎలిగేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## సంపాదన నెలకు రూ. 60,000.. పనిమనిషి ఫైనాన్షియల్ ప్లానింగ్‌కు కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఆశ్చర్యం

**గురుగ్రామ్‌లో ఇంటి పనిమనిషికి నెలకు రూ. 60,000 జీతం**

**కూతురి చదువు, ఇంటి స్థలం ఈఎంఐ కోసం ఖర్చు**

**ఆమె ఆర్థిక క్రమశిక్షణను సోషల్ మీడియాలో పంచుకున్న యజమాని**

**కార్పొరేట్ ఉద్యోగుల కన్నా ఆమె ప్రణాళిక గొప్పదంటూ ప్రశంస**

**పోస్ట్‌పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన**

గురుగ్రామ్‌కు చెందిన ఒక ఇంటి పనిమనిషి నెలవారీ సంపాదన, ఆమె అనుసరిస్తున్న ఆర్థిక ప్రణాళిక చూసి ఓ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ విస్మయానికి గురయ్యారు. ఆ వివరాలను ఆయన సోషల్ మీడియాలో పంచుకోవడంతో ప్రస్తుతం ఈ వార్త వైరల్‌గా మారింది. శివ మిట్టల్ అనే ఎగ్జిక్యూటివ్ ఇంట్లో పనిచేసే సదరు మహిళ, సుమారు ఐదారు ఇళ్లలో పనిచేస్తూ నెలకు రూ. 60,000 వరకు ఆర్జిస్తున్నారు.

ఆమె తన ఆదాయాన్ని అత్యంత ప్రణాళికాబద్ధంగా వెచ్చిస్తున్నారు. నెలకు రూ.




10,000 అద్దె చెల్లిస్తూనే, తన కుమార్తెను ఒక ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. అంతేకాకుండా, తన స్వగ్రామంలో రూ. 6 లక్షల విలువైన స్థలాన్ని కొనుగోలు చేసి, దానికి సంబంధించిన ఈఎంఐలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. అనవసర వ్యయాలకు దూరంగా ఉంటూ, తన కుమార్తె భవిష్యత్తుకే అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకే విధులకు హాజరయ్యే ఆమె, నెలకు కేవలం మూడు నుంచి నాలుగు రోజులు మాత్రమే సెలవు తీసుకుంటారు.

ఈ విషయాలను గమనించిన శివ మిట్టల్, ఆమె ఆర్థిక క్రమశిక్షణను ప్రశంసించారు. ఎలాంటి కార్పొరేట్ భద్రతా వలయం (ఇన్సూరెన్స్, పీఎఫ్ వంటివి) లేకపోయినా, స్పష్టమైన ప్రాధాన్యతలతో ఆమె డబ్బును నిర్వహిస్తున్న తీరు అద్భుతమన్నారు. చాలామంది కార్పొరేట్ ఉద్యోగులు జీతం పెరగగానే కార్లు, గ్యాడ్జెట్ల వంటి వాటిపై ఈఎంఐలు పెట్టుకుంటారని, కానీ ఈమె మాత్రం భవిష్యత్తు కోసం ఆస్తిని కూడబెడుతున్నారని ఆయన పోల్చారు.

ఈ పోస్ట్‌పై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొందరు ఆమెను స్ఫూర్తిగా తీసుకుంటుండగా, మరికొందరు గురుగ్రామ్‌లో జీవన వ్యయం చాలా ఎక్కువని, ఇక్కడ పోలిక సరికాదని అభిప్రాయపడుతున్నారు.